# చిదంబర రహస్యం

శ్రీ రాంషా

ఉండి ఉండి ఖమ్మంమెట్టు కానిస్టేబుల్ బుర్రలో బుద్ధి వక్రించి పెంపొందటం ప్రారంభించింది.

అన్నీ కలుపుకొని నెలకి సుమారు ఏభై రూపాయల అధికార వేతనంతో ఎవడూ కానిస్టేబుల్ కాలేడని అతగాడు విశ్వసించటం ప్రారంభించాడు. ధర్మంగా తన డ్యూటీ పూర్తిచేసుకొంటే జాదగాడి నుంచి గజదొంగదాకా బుర్రనిబట్టి ఒకటి నుంచి పదిరూపాయలదాకా భత్యం దొరక్క పోదు. అయితే అది కష్టానికి తగ్గ ఫలం మాత్రం కాదు. ఇంక ఎటొచ్చీ సాధారణంగా అందరికీ కనిపించే ఇద్దరెక్కిన సైకిళ్లు, రాంగుసైడు కార్లు, లైసెన్సులేని కండక్టర్లు, దీపాలులేని జట్కాలు ఇవి ఉన్నాయి. వీటివల్ల తను ఎంత మహా కక్కుర్తిపడ్డా పావలా కట్టేను, అరణాలు కట్టేను. పోనీ అవన్నీ జమ కట్టుకున్నా నెలకో పదిరూపాయలకు మించదు పోతే పమ్మెకట్టి సాధించగలననే నమ్మకంకూడా అతనికి లేదు.


వాతావరణం అంతా ఇంత నిస్పృహగా ఉన్న సమయంలో ఆశాకిరణంలా దుండగీండ్ర ముఠా ఒక్కటే కనిపిస్తోంది. కింద నుంచి మీద దాకా, వాళ్ల వాళ్ల స్థాయిని బట్టి కొందువందలనుంచి రెండు వేలదాకా ఖరీదుచేసే బుర్రలుకూడా ఉన్నాయి. కనుక తమ తమ జిల్లాలలో రగుల్కొన్న కల్లోలం పోలీసువారికి అసాధారణమైన అధికారాలతోబాటు, అసాధారణమైన అదృష్టాన్నికూడా ప్రసాదించింది. అదృష్టమయితే సమ్మంముందు కొచ్చిందికాని, అనుభవించటానికి కొన్ని అవకాశాలు కూడా కావాలి. ఈ అదృష్టదేవత ఎవర్ని వరిస్తుందో తెలియక పోలీసుల్లో ఎవరికి వారే పోటీ పడుతున్నారు.

అయినా వ్యాపారం అంత లాభసాటిగా లేదు. స్థానిక పోలీసు వారికి అష్టమస్థానంలో శని ఉండటంవల్ల కావచ్చు అప్పటికే కొత్తసైన్యాలు ఒక ఊపు ఊపి పంట పొలాలవన్నింటిని తుడిచిపెట్టుకు పోయాయి. కుంచెడు బియ్యంనుంచి కోడి పెట్టలదాకా రిజర్వు పోలీసులకు మామూలైపోగా, బుర్రనిబట్టి పాతికనుంచి నూట పదహార్లదాకా వసూలు చేసికొందరు పెద్దలూ. మరికొందరు గెజెటెడ్ ఆఫీసర్లూ పాప పరిహారపత్రాలిచ్చి లోక కుణాయించారు. ఈ పెద్దలు బస్తీలకీ, ఆఫీసర్లు మన్యాలకీ బదిలీ అయ్యేసరికి కలుపు మొక్కల ఏరివేతకూడా పూర్తి కావొచ్చింది. అప్పటికే కటకటాలు కూడా కటకట లాడిపోతున్నాయి.

అయినా ఇంకా ఈ దుండగీండ్రలో కొన్ని పెంకిఘటాలు ఎలాగో ఎక్కడో దాంకొనే గడుపుతున్నాయి. కానిస్టేబుల్ బసవయ్యకూడా ద్విగుణీకృతోత్సాహంతో తన యావచ్ఛక్తి వినియోగించి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ప్రభుత్వం తనకు తాను తన నీడను చూసుకొని నిర్నిమిత్తంగా అదిరి పడుతున్న రోజుల్లో విస్సన్న చెప్పిందే వేదవాక్కు మాతుందనే సత్యంలో బసవయ్యకు అనుమానం లేదు. అందుకు కావలసినంత సాక్ష్యం కూడా ఉంది.

ఇలాంటి అవకాశమే ఆశ కల్పించక పోతే బసవయ్య కుటుంబం ఏనాడో శివసాన్నిధ్యాన్ని అలకరించీ ఉండేది.

దుండగీండ్రంటే బసవయ్యకి గౌరవం ఉన్నదీ లేదు; పోయిందీ లేదు. అయితే



ఇప్పుడు మాత్రం గౌరవం పెచ్చుపెరిగింది. వాళ్ల బుర్రలమీద ప్రత్యేక ధర లుంచటం, ఆ ధరలమీదికి అతగాడి మనస్సు ఉరకలు వేసుకొంటూ పరుగెట్టటమే దానికి కారణం.

ఉన్నట్టుండి ఒకసారి ఏదో తెలుగు దినపత్రికలో ఇలాంటి జాబితాయే తిరగేశాడు. అదృష్టమేమిటో చెప్పలేంగాని ఆవబోయిన తీర్థమే ఎదురైనట్టయి దగుల్బాజీ దానయ్య పేరు దృష్టిలో పడింది.

దానయ్యబుర్ర ఒక్కటే వెయ్యిరూపాయల ఖరీదు; బహుశా ఏనుగంతటి మనిషై ఉండాలి. కాని, దానయ్య గుర్తేమీ బసవయ్యకు తగిలినట్టులేదు; ఇలాంటి అదృష్టం తన కొక్కడికే కళ్లబడ్డప్పుడు గుట్టుగా సంపాదించి గడుపుకోవాలిగాని రచ్చబంకెక్కించుకోకూడదని బసవయ్య తలపోశాడు. తండ్రి సంగతైతే ఒక పెద్ద దేశముఖే కాని తండ్రిదగ్గర కొడుకు ఉండటంలేదని అందరికీ తెలుసు. అయినా ఆ ఇల్లు చాలాసార్లు



సోదా అయ్యింది. ఎటొచ్చీ అనుమానించవలసిన మనిషి పట్వారీ చిదంబరంగారున్నారు. పోగా ఆయన ఇంట్లో చీకటికొట్టొకటిఉంది కూడా. వెయ్యిరూపాయల బహుమానం ఊరుకోకుండా బసవయ్య బుర్రలో కైరిపిల్లలా దూరి అతని అనుమానాన్ని ధృవీకరించింది. నిప్పు లేకుండా పొగ ఎలా పుడుతుంది కనుక.

బసవయ్య అప్రమత్తుడై విధ్యుక్తధర్మాన్ని కుపక్రమించాడు. పట్వారీ చిదంబరంగారింట్లో చీకటికొట్టు ఎక్కడుందో కనిపెట్టి రమ్మని ఇద్దరు గుంపులాళ్లని బత్తాయించాడు. వాళ్లు భిక్షకనే వంకతో వెళ్లి కొల్చి వచ్చారు. ఫలితంమాత్రం అంత ఆశావహంగా లేదు. అక్కడ నౌకర్లూ చాకర్లూ తప్ప ఇంకెవళ్లూ లేరని గుంపులాళ్లు ఘంటాపథంగా చెప్పారు. ఎవళ్లో కొల్పిచంపబడ్డారని విని 'రామరామ' అన్నందుకు ఇద్దరు పెట్టివాళ్లకు ఆ పట్వారీ ఉద్వాసన చెప్పాడట కూడా! ఒక వంటవాడు, తోటమాలి, మంగలి తప్ప ఇంకెవ్వరూ ఆ ఇంట్లో లేరని నిస్సందేహంగా తేలిపోయింది.

బసవయ్య తనే పూనుకొని తోటమాలి నడిగాడు గాని ఆ భోగట్టా కూడా ఏమంత రుచించలేదు.

బసవయ్యకు ఒళ్లు మండిపోయింది. చిదంబరంగారి సంగతి అతనికి తెలియంది కాదు. చిత్తుగా తాగుతాడనీ, బూతులు కూస్తాడనీ, జుల్మాయిసరుకనీ అతని కిదివరకే తెలుసు. అలాంటి లుచ్ఛాకి తన భవనంలో అంత శుభ్రమైన చీకటికొట్టుంచుకొని - తనకు స్నేహితుడూ, యజమానీ, చుట్టమూ, సర్వమూ ఐన దేశముఖు కొడుకును దాచేపాటి ఔదార్యం లేకపోయిందే అని మనస్సులో లక్షసార్లు బూతులుతిట్టాడు. ఇంచుమించు తన జేబులో ఉన్నట్టే అని భావించిన బహుమానాన్ని ఆ పట్వారీయే దొంగిలించినట్టనిపించి జేబులు తడుముకొని దుఃఖపడ్డాడు. పాపం, బసవయ్య - మనుష్యమాత్రుడైన బసవయ్య ఒకడూ ఏం చెయ్యగలడు?

మరికొంచెం దీర్ఘంగా ఆలోచించేసరికి బహుశా పట్వారీ ప్రదర్శిస్తున్న ఖద్దరు వేషమంతా ప్రభుత్వాన్ని వంచించటానికేనేమో అనే అనుమానం కలిగింది. మనిషంత మనుష్యులు చచ్చిపోతే - అందులోనూ బలవంతపు చావు-ఊరికే 'రామరామా' అన్నందుకే నౌఖరీ బర్తరఫ్ చెయ్యాలి? అని ప్రశ్నించుకొన్నాడు. ఇందులో తప్పకుండా మోసం ఉండిఉంటుంది. ఏదో రహస్యాన్ని దాచటానికే పైకి పెద్దమనిషిలా, దేశభక్తుడిలా నటిస్తున్నాడు.

ఆ నౌఖర్లే గూఢచారులై తన రహస్యాన్ని పసిగట్టి వెల్లడిస్తారేమోననే భయమే కారణమై ఉండొచ్చు. లేకపోతే 'రామరామా' అన్నంతలో ఉద్యోగం ఊడిపోతుందా! తను ఎన్నిసార్లు 'రామరామ' అనలేదుగనక! అయినా తనింకా ఆ టోపీ పెట్టుకొనే ఉన్నాడే!

ఇలా ఆలోచించి, ఆఖరికి నిర్ధారణకొచ్చి, సరే చూదామని మళ్లీ నలుగురు మనుషుల్ని పురమాయించి పట్వారీ ఇల్లు కనిపెట్టడం ప్రారంభించాడు. దుర్మార్గం ఎంతకాలం దాగుతుంది గనక! కానిస్టేబుల్ బసవయ్య పుణ్యం పుచ్చింది. అచ్చు దానయ్య తండ్రిలాంటి మనిషి ఒకాయన ఒకరాత్రి పట్వారీ చిదంబరంగారింటికొచ్చి రెండుగంటలసేపు గుసగుసలాడి వెళ్లిపోయాడని తేలింది.

అది చాలు బసవయ్యకు. ఇంక సందేహించవలసిన అవసరంకూడా లేదు. అలాంటి అర్ధరాత్రి వేళ, తక్కుతూ తారుతూ దేశముఖంతటివాడే వెళ్లాడంటే, అక్కడ అతని కొడుకు దాంకొనిఉంటాడనటంలో అనుమానం దేనికి?

బసవయ్య చర్య తీసుకొన్నాడు.

చీకటిపడుతున్న సమయంలో సూటిగా పట్వారీ ఇంటికి వెళ్లాడు. తలుపులు ఫడీలుమని తన్ని, హడిలిపోయి తలుపు తీసిన బంట్రోతుని పక్కకి నెట్టేశాడు. చేతిలో లాఠీ ఆడించుకొంటూ ఠీవిగా, దర్జాగా - తానే ఆ ఇంటి యజమానినైనట్టు హాలంతా పచార్ చేశాడు. కిరసనాల్ దీపం వెలుగులో, ముక్కివాసనకి ముక్కు మూసుకొని హాలంతా కలయవెదకాడు. మిద్దె అడుగు మట్టిముద్దలు జెల్లులుజెల్లులుగా రాలిపోయాయి. చిలకకొయ్యని వాసిన బట్టలు వేలాడుతున్నాయి. చేతులు విరిగిన కుర్చీలు రెండు. ఆ ఇంటి అందానికితగ్గ అలంకారం జిడ్డుముఖం ఓడుతూ చిరిగిన మురికిగుడ్డల్లో జేజెమ్మలాంటి బంట్రోతు.

పట్వారీ ఏదని పోలీసు బసవయ్య గద్దించేసరికి బంట్రోతు అప్పికొండకి సగం పక్షవాతం వచ్చేసింది. రెండుపటక లేసి, కళ్లు గుండ్రంగా తిప్పి ఆచింకిరి జుట్టు అప్పికొండ "అయ్యగారు అన్నం తింటున్నారు" అన్నాడు.

బసవయ్యకి ఒళ్లు మండింది. అయ్యగారు అన్నం తింటున్నా గడ్డి తింటున్నా బసవయ్యకి ఒకటే. అయ్యగారంటే సూపర్నెంటు దొరగారా ఏం? ఒక్కసారి బూటుకాలితో నేలని ఫడీమనితన్ని, గిరుక్కున తిరిగి గబగబా వంటింటివైపు నడిచాడు కానిస్టేబుల్ బసవయ్య.

పట్వారీ చిదంబరంగారు సామాన్యం మనిషి కాడు. ఆస్తేయపాస్తేయాలకు లోటు లేనివాడు; ఆహితాగ్ని. వ్యక్తిగతంగా తనెంత త్రాగుబోతు, లుచ్ఛా, తుంటరీ అయినా వంశగతంగా అనాచారి కాడు. ఆయన పొత్తుపంచె కట్టుకొని భోజనం చేస్తున్నాడు. ఉత్తరపర్వ్యం పట్టటానికి ఇంకా కొంత వ్యవధిఉంది.

బసవయ్య బూట్లు చప్పుడు చేసుకొంటూ తిన్నగా వంటింట్లో కొచ్చేసరికి చిదంబరం చూసి నిర్ఘాంతపొయ్యాడు. నిర్ఘాంతపోయిన చిదంబరాన్ని పరకాయించి చూసి చిరునవ్వునవ్వాడు బసవయ్య. నవ్వుతూ నమస్కారబాణంకూడా విసిరాడు.

"ఎవడివిరా నువ్వు ?" ఘుర్రుమన్నాడు చిదంబరం. "నీకు మంచీ చెడ్డా లేదా ? అడ్డమైన కుక్కలూ లోపలి కొస్తూంటే బంట్రోతు వెధవ ఎక్కడ చచ్చాడు ?— వీడి మొహం తగలయ్య!" ఇంతలో అప్పికొండ అడుగుల చప్పుడు వినబడింది : "పందిలా తింటున్నావ్, నీ బుద్ధి ఎక్కడ చచ్చిందిరా ?"

"నేను చెప్పానండయ్యా గోరూ !" తలుపు వెనక నించి అప్పికొండ." ఈయన ఇనిండు కాడు !"

"పొండవతలకి, వెధవ్నారా !"

యజమాని ఆజ్ఞ వినటమే తడువుగా అప్పికొండ అవతలకి తుర్రుమన్నాడు. కాని స్టేబుల్ బసవయ్యమాత్రం రాయిలా నిలబడ్డాడు. చటుక్కున చెయ్యి కడుక్కొని చిదంబరం పీట మీంచి లేస్తూంటే, మెల్లిగా నాలికతో పెదవులు తడుపుకొని "కోప్పడకండి బాబూ" అని ప్రాధేయపడ్డాడు బసవయ్య. "నేను డ్యూటీ మీద అతి ముఖ్యమైన పనుండి వచ్చానండి. దేశముఖుగారి అబ్బాయి, దానయ్యగారు..."

పట్వారీ తెల్లబోయి చూశాడు. మళ్లీ తమాయించుకొని "కమ్యూనిస్టు" వెధవలు ! అని, నిట్టూర్చి "నీకేమీ బుద్ధి లేదట్రా ! నాకేమిట్రా సంబంధం ?" అన్నాడు.

"అదే మిమ్మల్నడగాలని వచ్చానండి."

"ఓరి నీ పొగరు తగలెయ్య !

బసవయ్య ఒక అడుగు ముందు కేశాడు. నవ్వాడు. అతని కంఠం, ప్రవర్తనా అంతా ఎకసక్కెంగా ఉన్నాయి. "దొరగారు అతనెక్కడున్నాడో చెప్పి బైట పడతా రనుకొన్నాను; మరేమీ లేదు లెండి." పట్వారీని కూడా 'ఒరేయ్' అనా లనిపించింది కాని, పలుకుబడిఉన్న కాంగ్రెస్ వాడని కొంచెం సందేహించాడు బసవయ్య.

"అదా నువ్వనుకున్నది ! ఓరి తెలివి తక్కువ దద్దమ్మా ! నామాట జాగ్రత్తగా విను. నిన్ను వట్టి తెలివి తక్కువ దద్దమ్మ వంటున్నాను. అదే నాకు తెలిసిన సంగతి." పట్వారీ బాగా చికాకుపడ్డాడు "ఈవెధవ ఎక్కడ చచ్చాడు ?" అన్నాడు. ఆ 'చచ్చిన వెధవ' బంట్రోతు ఎదుబడ్డాడు. "ఒరేయ్, కాని స్టేబుల్ వెడతాడు. జాగ్రత్తగా సాగనంపిరా."

బసవయ్య ఒప్పుకోలేదు. "లేదండయ్యా, ఇంకా వెళ్లటంలేదు. నాకు సంగతంతా తెలిసింది. మీరనుకున్న దానికంటే నాకు చాలా తెలుసు. నిర్మొహమాటంగా చెప్పండి. దానయ్యని మీరెప్పుడు చూశారు ?"

"నాకేమీ గుర్తు లేదురా అన్నాడు పట్వారీ. "నాకు సరిగ్గా జ్ఞాపకం లేదు. చాలా చిన్నప్పుడు చూశాను. ఈపాటికి ఎక్కడా ఆనమాలు దొరక్కుండా మారిపోయి ఉంటాడు."

"సరే లెండి ! పోనీ ఒకటి చెప్పండి: గత రెండు రాత్రిళ్లూ మీరూ, దేశముఖూ ఏమిటి మాట్లాడుకుంటున్నట్టు ?"

బసవయ్య ఒక తుపాకీ గుండు విసిరాడు. ఆదెబ్బకి పట్వారీ ముఖం ఎలా పెడతాడో చూడాలని బసవయ్య ప్రయత్నించాడు. కాని పట్వారీ చీదరించుకున్నాడు.

"అయితే నన్ను వెంటాడుతున్నావన్న మాట ! ఓరి నీ దౌర్భాగ్యంకూల బడ ! సరే అడిగావు గనుక చెప్తున్నా. నీలాగే ఆయనకూడా పొరబాటు పడ్డాడు. దొంగ వెధవలకి తలదాచుకొందుకు స్థలమిస్తానని- వాడి పొగరు తగలెయ్య - ఆయన అభిప్రాయపడ్డాడు."

"అంటే ఆయన తన కొడుకును దాచమన్నట్టూ తమరు తిరస్కరించినట్టూనా !" కానిస్టేబిల్ నవ్వాడు. "అదేనా మీ అర్థం ?"

"నీ పీడ ఎంత చప్పున విరగడౌతుందా అని చూస్తున్నాను. అందుకని నిజం చెప్పేశాను."

"అయితే దయతో మీ చీకటికొట్టు తణిఖీ చేయనీయండి."

"చీకటికొట్టా?" బసవయ్యకళ్లు పట్వారీ ముఖంలో భయాన్ని పసిగట్టాయి. "ఇదేదో పేదరాజు పెద్దమ్మకథలా ఉంది."

"మీ మేడలో చీకటికొట్టున్న సంగతి పేదరాజు పెద్దమ్మకథేమీ కాదు. ఈ ఊరందరికీ ఆ విషయం తెలుసు."

"ఇదిగో తోకంటే అదిగో పుట్టంటారు వెధవలు !"

"పట్వారీగారూ, మీ రాలస్యం చేస్తే నేను మా ఇన్‌స్పెక్టర్‌గార్ని తీసుకు రావాలి."

"బెదరిస్తావ్ దేనికి? తీసుకురా !"

"దేశద్రోహులకి తలదాచుకోనిస్తే తల ఎగిరిపోతుందని మీకు తెలియని సంగతి కాదు. మా ఇన్‌స్పెక్టర్‌గారు వచ్చి దానయ్యను పట్టుకున్నా రంటే మీ తల తాడాకు వ్రేళ్లాడాల్సిందే. మీఅంతట మీరే నాకు అతగాణ్ణి అప్పజెప్పినట్లయితే ఎక్కడ దొరికాడో ఎవరికీ తెలియఖ్ఖర్లేదు. నే నెవరితోటీ చెప్పను లెండి. ఇదిగో మీకీ గొప్ప అవకాశం ఇస్తున్నాను. ఈ అదృష్టాన్ని చేజార్చుకోకండి."

"నువ్వు చాలా మంచివాడివే. కాని, నీకోసం దేశద్రోహుల్ని ఇక్కడ నేను దాచుకు కూచోలేదు. కనక వచ్చినదారంటే దయచెయ్."

బసవయ్య భల్లూకపు పట్టు పట్టాడు. "నన్ను వొదుల్చుకోవటం మీతరం కాదు. ముందు ఆ చీకటికొట్టు సోదా చెయ్యందే వదలను."

పట్వారీ ముఖంలో నెత్తురునాళాలు ఉప్పొంగిపొయ్యాయి. విపరీతమైన కోపం వచ్చింది. అంతనీ జేబురుమాల్తో అణచుకొని "సరే, అయితే పద. ఒరేయ్, దీపం పట్రా !"

బంట్రోతు దీపం పుచ్చుకొని ముందు నడుస్తున్నాడు; తడబడే కాళ్లతో పట్వారీ వాణ్ణి అనుసరించాడు. ఠీవిగా లాఠీ ఊపుకొంటూ బసవయ్య సంబడించాడు. ముగ్గురూ ఒక వరసలో నడుస్తున్నారు.

"ఆగరా, దీపం పెద్దది చెయ్యి !" బంట్రోతు ఆగి దీపం పెద్దదిచేశాడు. కొట్టు గొళ్లెం తీశాడు. ఆరడుగుల గది. ఆ గదిలో ఒక కుర్చీ ఒక బల్ల ఉన్నాయి. పట్వారీ పక్కకి వత్తిగిల్లి "ఈసారి ఆత్మసంతృప్తిగా సోదాచేసుకో !" అన్నాడు.

బసయ్య గడపకమ్మలు పట్టుకొని గది లోపలి చీకట్లోకి తొంగిచూస్తున్నాడు


## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాల పురం, తూ. గోదావరి.

వెనక్కాల పట్వారీ ఉరుముతూనే ఉన్నాడు. "లోపలికి తగులడు."

పృష్ఠంమీదికి ఒక తన్ను దూకి కానిస్టేబుల్‌ని ముందుకు ఊపి, ఆ గదిలో బూడిదలో పడేసింది.

వెంటనే వికటంగా నవ్వు, తలుపు చప్పుడు, గొళ్లెం మోత వినిపించాయి. కాని స్టేబుల్ బసవయ్యని పూర్తిగా చీకటి చుట్టి ముంచివేసింది.

కానిస్టేబుల్ లేచి నించుని ఒక్కసారి నిట్టూర్చి తలుపు ఉన్నదన్న వైపుకుతూగి తల బొప్పికట్టించుకున్నాడు. కూర్చుని, తిట్టుకొని, శాపనార్థాలు పెట్టి, బెదిరించి, చివరకి మనస్సు చెదరగొట్టుకొన్నాడు. తన స్థితిని తానే సమీక్షించుకొని "ఒక ఊరి రాజు, ఒక ఊరిమాల" అనుకుని ఓదార్చుకొన్నాడు. 'భయంకర నారీ పిశాచి' మొదలైన తాను చదివిన డిటెక్టివ్ నవలలో అవస్థలు పడ్డ అపరాధ పరిశోధకుల జీవితాలతో సరిపోల్చుకొని కొంత ఊరట చెందాడు. 'ఈగదికి అడుగు ఒక మీట నొక్కితే ఊడి పోతుందేమో! లేదా ఈ గదినిండా నీరు చిమ్మి తన ప్రాణం తీస్తుందేమో!' ఇలాంటి కథావస్తువులన్నీ తలచుకొని ఏడ్చాడు. అతని ఏడుపు ప్రతిధ్వనించిందితప్ప, బైటనించి చీమ చిటుక్కుమన్న చప్పుడు కూడా వినిపించలేదు. ఈగదిలోనే తాను యావజ్జీవితమూ కుళ్లి కృశించి చావవలసి వస్తుందని భయపడి చెమట్లు క్రక్కుకున్నాడు. ఇంచుమించు అతడు జీవసమాధిలో బంధింపబడిపోయినట్లయింది.

కాని, ఆశ్చర్యం! ఉదయమే ఆ తలుపులు తెరుచుకొనేసరికి అతను నమ్మలేకపోయాడు. కృతజ్ఞత చెప్పవలసిందే కాని గొంతుక పెకిలిరాలేదు. కోపం వచ్చింది కాని, కోపాన్ని పూర్తిగా భయం దిగమింగివేసింది.

"ఆ గదిలో ఎవడూ దాంకోలేదని తీరుబడిగా వెదకిచూసుకున్నావా?" బసవయ్య ప్రాణం చివుక్కుమంది. "నాలాంటివాడి దగ్గర నీనక్కవేషాలేమీ సాగవని గ్రహించే ఉంటావ్. దేశద్రోహులకోసం ఇంకెక్కడన్నా వెదకు. ఇక్కడ కాదు. ఈ ఖమ్మంమెట్టులో దేశద్రోహుల్ని దాచి మెడకి ఉరి పోసుకునేటంత పిచ్చిఘటం ఎవరూ లేరు."

చీకటికొట్టు శూన్యంగా ఉండటం బసవయ్య ఊహాగానాలన్నింటినీ వమ్ముచేసింది. మనిషి ఎంత అగ్నిహోత్రంలాంటివాడు కాకపోతే పోలీసువాణ్ణి ఇంత ధైర్యంగా ఏడిపించగలడు?—ఈ ఆలోచన బసవయ్యని లొంగదీసివేసింది. పట్వారీ దౌర్జన్యానికి కసి తీర్చుకోవలసిన బసవయ్య కాలు దువ్వలేకపొయ్యాడు. పాపం, తను కష్టపడి లెక్కపెట్టిన వెయ్యిరూపాయల జార్జిబుర్రలూ చేజారిపోయ్యాయని దిగాలు పడ్డాడు.

పట్వారీ తనమీద దౌర్జన్యం చేసినందుకు కాదుగాని, తన అదృష్టాన్ని వెక్కిరించినందుకు కక్షుగట్టాడు బసవయ్య. తల ఎత్తుకొని ఠీవిగా ఆ ఇంట్లోకెళ్లిన తను - తల వంచుకొని, తోక ముడుచుకు పరిగెత్తే కుక్కలా ఇంట్లోంచి బైటకు రావలసివచ్చిన దృశ్యం తలచుకొని కుమిలిపొయ్యాడు. వెంటనే అతనికి పట్వారీ చెప్పిన రెండు ముఖ్యవిషయాలు జ్ఞాపకం వచ్చాయి. వాటిని తను గత రాత్రయితే నమ్మలేకపోయాడు. కాని ఇప్పుడు అసలు సందేహించవలసిన అవసరమే కనబడలేదు. మొదటి దేమంటే పట్వారీ, దానయ్యను చాలా చిన్నప్పుడు చూశాడు. రెండవది: ఒకవేళ పట్వారీ దానయ్యని తిరిగి చూడవలసివచ్చినా ఇప్పుడు గుర్తుపట్టలేడు. జాగ్రత్తగా ఆలోచిస్తే ఈ రెండుసూత్రాలు పట్వారీ బసవయ్యకుచేసిన అన్యాయానికి నష్టపరిహారం ఇప్పించగలవ్. ఆ ఆలోచనలోని దుర్మార్గం బసవయ్యని ఒక్కక్షణం నిలబెట్టింది. అయినా అతని చేతుల్లో కరిగి మాయమైపోయిన బంగారానికి మాత్రం అది దుర్మార్గం కాదు సరిగదా - సన్మార్గం అని కూడా తోచకమానదు.

అప్పటికి మూడు రోజులు గడిచిపొయ్యాయి. ఒక నాటి మధ్యాహ్నం, రామాయణం చదివి చదివి అలిసిపోయిన పట్వారీ నిద్దరపోతూండగా కిటికీ తలుపులు బాదిన చప్పుడయింది. పట్వారీ ఉల్లిపడి, కళ్లు తెరిచి గుండెలమీది రామాయణంతీసి ఆ శబ్దం వచ్చిన వైపుకి చూశాడు.

కిటికీ ఊచల్లో తల దూర్చి ఒక యువకుడు నిలుచున్నాడు.

పట్వారీ మంచం దిగి గొణుక్కుంటూ ఆవచ్చిన వాడెవడో ఎందుకొచ్చాడో వాకబు చేద్దామని వెళ్లాడు.

"మానాన్నగారు నన్ను మీ దగ్గరికి పంపించారు." ఆ వచ్చినతను తడబడుతూ చెప్పాడు. మనిషి చూస్తే బక్క పలచగా ఉన్నాడు. పాతిక ముప్పై ఏళ్లుంటాయి. కొంచెం ఒగరుస్తున్నాడు. పల్చనిముక్కు. కొనదేరిన గడ్డం. బట్టలు మాసినవీ, సామాన్యమైనవైనా పెద్ద వంశం వాడ స్పష్టం చేస్తున్నాయి. "ఎలాగో నిన్న రాత్రి బైట పడ్డాను. అప్పట్నుంచీ ఇప్పటిదాకా ఈ ఊరి బయట చెరుకుతోటలో తలదాచుకున్నాను." నుదిటిమీది చెమట ఊడ్చుకున్నాడు. మీరు నన్ను కడుపులో పెట్టుకోవాలి." అంటూనే పట్వారీని తప్పించుకొని గదిలోకి దాటేశాడు. "మానాన్నగారు మీరాయనకి పుత్రదానం చేస్తారని, ఆయన కోరిక మన్నిస్తారనీ విశ్వసిస్తున్నారు."

పట్వారీ ముఖంలో అగ్నిహోత్రం రగులుకొంది. కనుబొమలు బాణాల్లా ఒంగాయి. "విశ్వసిస్తున్నాడు! ఎవడ్రా వాడు? ఎవడ్రా మీనాన్న? నువ్వెవడివిరా? శనిముండాకొడక!"

ఆ కొత్తాయన నాలుగడుగులు లోపలికి వేసి "లోపలికి రండి బాబూ, లేకపోతే కనబడిపోతాను."

పట్వారీ ఆశ్చర్యంతో అచేతనుడవటంవల్ల తనకు తెలియకుండానే గోడచాటుకు నడిచాడు. అక్కడికి మళ్లీ మనిషయ్యాడు" ఎవడివిరా నువ్వు, నీ మొహం తగలెయ్య!"

"అయ్యో, మీరే నన్నుమరిచిపోయారా! నేను దానయ్యని."

"నువ్వానాయనా, దానయ్య!" పట్వారీ పళ్లు గిటకరించాడు. "ఇప్పుడర్థమయింది. ఈడ్చి తంతే వెళ్లి పోలీస్‌స్టేషన్లో పడతావ్. అబ్బాయి, నీసంగతి నిజం చెప్పకపోతే నీగతి అంతే."

"ఓరి భగవంతుడా! మీరింకా నన్ను గుర్తుపట్టలేదా?" ఆ అబ్బాయి, పాపం, బిక్కమొఖం వేశాడు. "నేనండీ కమ్యూనిస్టు దానయ్యని."

"ఏమిటి నువ్వు?" పట్వారీ ఉరుముతూ ముందు కురికాడు "నీ..." నోటి చివర కొచ్చినమాటని అదుముకున్నాడు. కోపంతో ముఖం కందగడ్డలా అయిపోయింది. కొరడా అందుకుని పనిపట్టాలనుకున్నాడు కాని, చేతులు స్వాధీనం కాలేదు. కొంతసేపటికి ఎలాగో తమాయించుకొన్నాడు. "మీ నాన్నతో వల్లకాదని చెప్పినప్పటికీ తల బిరుసెక్కి వచ్చావన్నమాట! దేశద్రోహుల్ని దాచేటంత నీచుణ్ణి కానని నేను చెప్పలేదా?"

పాపం, ఆ కుర్రముఖం తెల్లబోయ్యాడు. ఆ కళ్లల్లో ప్రార్థన నింపేలా చూస్తూ "నాస్థితి కొంపములిగేటట్టుందండయ్యా. నన్ను వెనకాలే తరుముకొస్తున్నారు. ఆ స్థితిలో కనీసం మా నాన్నగారి ముఖం చూసన్నా నన్ను తరిమివెయ్యరనే ఆసతో వచ్చాను. మీ ఇంటి చీకటికొట్లో పడుంటాను. కొంపలు కూసింది లగాయతు సట్నం మాటుమణిగేదాకా కిక్కురుమనను.

దీనివల్ల మీ కొచ్చేనష్ట మేమీ లేదు; పోగా ప్రాణదానం చేసినవా రౌతారు."

పట్వారీ అతగాణ్ణి పూర్తిగా చెప్ప నిచ్చాడు. ముకుళించిన కనుబొమలమాటు నుంచి ఒక కంట కనిపెడుతూనే ఉన్నాడు. అతని మొర పూర్తికాగానే కొంచెం సకిలించి.

"నీకుళ్లు ప్రాణాన్ని కాపాడటం నా పూచీ అనుకుంటున్నావేఁ?" అన్నాడు చిదంబరం.

"అయితే నేను చావటం మీ కిష్టమేనా?"

"నువ్వు ఉంటే నాకేఁ, ఊడితేనాకేఁ ఛస్తే చావు; బ్రతికితే బ్రతుకు. నువ్వు దానయ్యవే అనుకుందాం. అయినంత మాత్రంలో నేను దేశద్రోహం ఎందుకు చెయ్యాలంట?" ఏమైనా నిర్దాక్షిణ్యంగా ఉండాలనే పట్వారీ నిశ్చయించుకున్నాడు.

"మానాన్నగారికి మీ మీదున్న..."

"అయితే ఉరిపోసుకో మంటావా? ఇంక వెళ్లిపో బాబూ, నీకు పుణ్య ముంటుంది. నిన్ను పోలీసుల కప్పగించే విధిని నేను నిర్వర్తించక పోవటమే నీకు ఉపకారం. దయచెయ్."

"అయ్య బాబోయ్! ఎల్లాగ!" పాపం, ఆవుర్రాడు ఒక్కసారి నిట్టూర్చాడు; కన్నీళ్ల పర్యంతం అయ్యాడు. ఇక తప్పదు కదా అని బైటికొచ్చి ఇటూ అటూ చూసుకొని "అమ్మయ్యో, చచ్చాను!" అన్నాడు.

చిదంబరం కన్నెత్తిచూశాడు. ఇంకేముంది. బసవయ్య ప్రత్యక్షమయ్యాడు. "నమస్కారం చిదంబరంగారూ; ఓపిక కొద్దీ లాభమని తెలుసు నాకు. దొంగ దొరికాడు; ఇంకెక్కడికి పోతారు?"

"అదా సంగతి! ఇంతేనా!" అన్నాడు చిదంబరం. అని నవ్వాడు.

"అదే సంగతి; అంతే" బసవయ్యకూడా ఒప్పుకొన్నాడు. రెండడుగులు ముందుకేసి "ఈసారి నాకు టోపీ వెయ్యలేరులెండి." అన్నాడు బసవయ్య.

"నాకేమొచ్చె! అడుగో నీకు కావలసిన మనిషి. తీసుకుపోయి నీ ఇష్టంవచ్చినట్టు చేసుకో."

"అది మీరొద్దన్నా మానేదిలేదు. పోతే, మీ సంగతి." బుర్ర టకాయించి "పాపం మిమ్మల్ని కిందపెట్టాలి."

"నన్నా?" పట్వారీ తృళ్లిపడ్డాడు.

"ఒక దేశద్రోహిని దాచటం, ఈగో జుల్లో, సామాన్యమైన నేరమా. చావుతప్పి కన్ను లొట్టపోయినంత పని. మొన్నరాత్రి గొడవని ఇంకా కడుపులో పెట్టుకోలేదు లెండి. అప్పుడే మరిచిపోయాను. ఇతగాణ్ణి ఇప్పుడు పట్టుకున్నా ఏమీ ఎరగనట్టే వెళ్లిపోగలను. అనవసరంగా మీరు చిక్కుల్లో పడిపోతారు పాపం. పోగా అమాయక కుర్రకుంకల్ని చిత్రవధ చేయించటంకూడా నాలాంటి పిల్లలుగలవాడికి ధర్మంకాదు."

"అయితే ఎందుకొచ్చావ్?"

"ఎందుకంటారా? బీదవాడు ఏం చేస్తాడు చెప్పండి! దానయ్య నాకు వెయ్యిరూపాయల ఆదాయ మాయిరి!"

"అదేనా నువ్వు ఆలోచించాల్సింది?"

"ఏం చెయ్యమంటారు చెప్పండి? నలుగురు పిల్లలూ, పెళ్లామూ నేను—మొత్తం అయిదుగురం. నా రెక్క ఆడితేనే గాని డొక్క ఆడదాయెను. కడుపునిండా వాళ్లకి తిండన్నా పెట్టాలికదా."

దౌర్భాగ్యుడు అడ్డొచ్చి "అంటే ఒక్క వెయ్యిరూపాయ లిచ్చేస్తే...ఆఁ... నన్ను చూడనట్టు వెళ్లిపోతావా? అంతేనా?"

బసవయ్య సకిలించాడు. కొంచెం దగ్గాడు. ముంజేతి వేళ్లు నులుపుకొన్నాడు. "విన్నారాండీ, సార్?"

చటుక్కున అవచ్చిన దానయ్య పట్వారీ కాళ్ల మీద పడి: "ఎలాగో నన్ను కాపాడండి; నా ప్రాణభిక్ష పెట్టండి. పైజన్మలో మీ కడుపున పుడతాను. మా నాన్నగారితో చెప్పి మీ అప్పుసాయం త్రానికి రెట్టింపు ఇప్పిస్తాను."

"అబ్బాయి, ఇప్పటికే మీనాన్నగారు చచ్చేటంత బాకీ ఉన్నారు; ఆ సంగతి నీకు తెలియదు గనక నా. మళ్లీ నన్ను మొహమాట పెట్టకు."

"మీరే అలా అంటే నా ప్రాణం ఏమైపోవాలి చెప్పండి..."

"చిదంబరంగారూ ఒక సంగతి చెప్తా ఆలోచించుకోండి. ఇది గోళ్లతో మీటితే పోయే వ్యవహారంకాదు." బసవయ్య యోగముద్ర ధరించాడు. "నేను దానయ్యను ఎరస్టు చేశానంటే అతనెక్కడ ఎలాగ ఎప్పుడు దొరికాడో చెప్పి తీరాల్సిందే. అంటే మీకు వారంటు వచ్చిందన్నమాటే."

"ఒక వెయ్యిరూపాయలు వదులుకొంటే నీ దారిని నువ్వు ప్రశాంతంగా పోతావన్నమాటేనా?"

బసవయ్య ముఖంమీద జిడ్డునవ్వు మెరిసింది. "రెండువేలండి. మీరు దానయ్యకేం తీసిపోయారు కనుక! మీరు మాత్రం అంత ఖరీదు చెయ్యరా?"

"అప్పుడూ! ఎక్కడ చచ్చావురా వెధవా!"

బసవయ్య తృళ్లిపడ్డాడు. "ఎందుకండీ అప్పుడు?"

"నీకు డబ్బిస్తున్నప్పుడు సాక్ష్యం ఉండఖర్లా!" లేకపోతే మళ్లీ నువ్వు ఇదే వేషం వేస్తే."

"దొరగారూ" కంగారుపడ్డాడు బసవయ్య. "ఇది సాక్షులు ముందు జరగవలసిన పని కాదండి. అదే అయితే నా మెడకి ఉరిపోసుకోవటమే కదా."

"నీలాంటి కుక్కల్ని నమ్మకూడదు. నువ్వు నీ దేశద్రోహి వెంబడే పడివచ్చావు. వాడు లోపలికి రావటంకూడా నువ్వు చూశావు. అయితే నిజాన్ని నమ్మటం నీకు ధర్మంగా తోచలేనట్టుంది."

"ఆ సంగతి కోర్టులో చెప్పకొందురు గాని లెండి."

"అయ్యగారు పిలిచిర్నా!" అప్పికొండ లోపలికొచ్చి చిదంబరంగారికేసి చూశాడు.

బసవయ్య బాధ మరీ ఎక్కువయింది." అయ్యా, జరిగితే రహస్యంగా జరగాలి, లేకపోతే పోనీలెండి."

"నీ చేతుల్లో డబ్బుపోసి నీకు అగ్గలాడుతూ ఉండాలనేగా?...ఒరేయ్, పోయి వెంకయ్యని లాక్కురా."

అప్పికొండ జారుకున్నాడు; బసవయ్యకు వణుకుపుట్టింది. సాక్షులు వచ్చే లోపుగానే ఈ వ్యవహారం అమీతుమీ తేల్చుకోవటం మంచిదని

"పోనీ, గొడవెందుకులెండి. దానయ్యకని వెయ్యిరూపాయ లియ్యండి చాలు. మీ కేమీ ఇవ్వఖర్లేదు."

పట్వారీ నవ్వి "నీకు కావలిసింది వెయ్యి రూపాయలే అయితే, అదిగో తీసుకెళ్లు." వేలెత్తి బిక్కముఖం వేసినదానయ్యను చూపించాడు. "వాడి బుర్రమీదే ఉందిగా ఆ విలువ! వెంటనే పట్టుకుపో."

"బాబోయ్, నిజమేనాండి?" దానయ్య హడిలిపోయాడు.

"అబద్ధ మాడటానికి నాకేమొచ్చింది?"

బసవయ్య చివరిసారి రంకె వేశాడు. "అదే మీ ఆఖరి నిర్ణయమైతే మీరు ఎరస్టు కాక తప్పదు."

"అది ఇంతకుముందే చెప్పావుగా!"

"అయితే నన్ను నమ్మరా?"

"ఇదిగో వెంకయ్యగారు."

ముసలి వెంకయ్యగారు లోపలికొచ్చి నవ్వుతో పలకరించాడు.

పట్వారీ అటుతిరిగి "ఏమి కానిస్టేబులూ నీ బేరం ఈసారి చెప్పు!"

(15-వ పేజీ చూడండి)

ఈ సమస్యని పరిష్కరించే సులువైన మార్గం తెలుసుకున్న మెరిసింది.

"ఒరేయ్. నీకేం ఫరవాలేదు. నేను నిమిషాలమీద దీనికి తగిన విరుగుడు కనిపెడతాను. నువ్వుమటుకు నామాటకి కాదనకూడదు. నేను సుఖంకోరేవాణ్నే కదా! నేను వేసిన పథకానికి నువ్వు అడ్డం రాకూడదు" అన్నాడు కామయ్య.

"మీ మాట ఎప్పుడైనా కాదన్నానా నాన్నా? మీ యిష్టం వొచ్చినట్లు చెయ్యండి. నన్ను వొడ్డున పడెయ్యండి" అని బతిమాలుకున్నాడు దామోదరం.

సరేనని కామయ్య మనస్సులో పథకం తయారుచేసుకున్నాడు. ఈ పథకం సరిగా పనిచెయ్యాలంటే వంటమనిషి తోడ్పాటు కావాలి. దాని కొక పచ్చనోటు పారేస్తే కిక్కురుమనకుండా పూరుకుంటుంది. అంతా గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంది; దామోదరం కాపురం దారిన పడుతుంది. అంతకి తప్ప వేరే మార్గం లేదు.

## 10

"కమలమ్మగారూ! కాఫీకి రండి" అని పనికట్టుకునివచ్చి వంటమనిషి పిలిచింది.

"ఈ పూట తాగనండీ. నాకు అన్నం ఇంకా అరగలేదు. గొంతులోకి త్రేణుపులొస్తున్నయ్" అని బదులుచెప్పింది కమల.

"తాగరా? కొంచెం తాగండి. కలిపేశాను. వృథాగా పారబొయ్యమంటారా? పోనీ కొన్నేపుండి తాగండి. అమ్మగారు తాగారు. అయ్యగారికి ఎర్రఫ్లాస్కులో కాఫీ పోశాను. మీ కాఫీ ఆకుపచ్చ ఫ్లాస్కులో పోస్తున్నాను- ఆకుపచ్చ ఫ్లాస్కు. కొంచెంసేపున్నాక తాగండి" అని ఎన్నడూలేని ఆపేక్ష మాటల్లో వొలకబోసింది. కమలకోసం కాఫీ ఆకుపచ్చరంగు ఫ్లాస్కులో పోసి వెళ్లిపోయింది.

వంటమనిషి వెళ్లిపోయాక వంటింటి తలుపుతీసిన చప్పుడుఅయింది. "ఎవరదీ?" అని విమల కేకపెట్టింది. మామగారు వంటింట్లోంచి బైటికి వచ్చి గొణుగుతూ "నేనే నమ్మా. మంచినీళ్లకోసం వచ్చాను" అని చల్లగా పక్కగదిలోకి తప్పుకున్నాడు. విమల తిరిగి తన గదిలోకి వెళ్లిపోయింది.

రోజూ అయిదుగంటలకి కోర్టునించి ఇంటికి తిరిగివచ్చే దామోదరం ఇవాళ రెండున్నరకే వచ్చాడు. స్నేహితులతో కలిసి మూడుగంటలకి మ్యాటినీకి వెళ్లాలని తొందరతొందరగా ఇంటికి వచ్చి బట్టలు మార్చుకున్నాడు. భర్త తొందరగారావటం విమల గమనించిందికాని పిలవనిదే వెళ్లటమెందుకని గదిలోనే కూచుంది. తన పనులు తనే చేసుకుంటున్నాడు దామోదరం విమలమీది కోపంతో. సినిమాకి వెళ్ళాలనే తొందరలో విమలని కేకపెట్టకుండా తనే గబగబా వంటయింట్లోకి వెళ్లాడు. ఎదురుగా షల్ఫులో ఆకుపచ్చఫ్లాస్కు ఎదరుగా కనబడింది. ఇంకోమూల పాతబడిపోయిన ఎర్రఫ్లాస్కు వుంది. కొత్త ఫ్లాస్కులో కాఫీ బాగుంటుందని దామోదరం మూత తీసి కప్పులో కాఫీ పోశాడు. రోజూకంటె కాఫీ నల్లగా చిక్కగా కనిపించింది. అయినాసరె మ్యాటినీకి వేళకి అందుకోవాలని నోరు కాలుతున్న వేడికాఫీని గబగబా తాగేశాడు. తాగి ఇవతలకి రాగానే తల తిరిగింది. వొళ్లు తిరిగి వెనక్కి పడిపోయాడు. పడీపడటంతోనే "అమ్మా" అని కేకపెట్టి కళ్లు తేలవేశాడు.

కేక వినగానే కమలా విమలా పరుగెత్తుకొచ్చారు. పడిపోయిన దామోదరం ముఖాన చన్నీళ్లు చల్లారు. ఖంగారు పడ్డారు. చేత్తో కదిపినా కదల్లేదు. ఏమీ తోచక బేజారెత్తి కేకలుపెట్టారు.

ఆఫీసుగదిలో బలవంతాన బుద్ధిని భగవద్గీతమీదికి పోనిస్తున్న మామగారు కేకలు విని పరుగుతీసుకొచ్చారు. వొచ్చీరావటంతోటే "అయ్యో నాతండ్రీ! ఏం ఖర్మంరా యిది" కుప్పన కూలిపోయి కొడుకుమీద పడి గోండ్రుపెట్టాడు. తల నేలకేసి బాదుకున్నాడు. పిచ్చెక్కినలాగా శోకంతో వెర్రికేకలు పెట్టాడు.

పిడుగుదెబ్బ తిన్నట్లుగా కమల నేల కూలిపోయింది.

కట్టతెగిన ప్రవాహంలాగా విమల కన్నీళ్లు పొంగినయ్. తన సమరానికి ఇదేనా పర్యవసానం అనే ఆవేదన విమల గుండెల్లో రగిలిపోతోంది. అంతా అయోమయంగా అంధకారంగా అలుముకుపోతోంది.

కమలా విమలా శోకమనే సుడిగుండంలో పడి గిరగిర తిరిగిపోతున్నారు.

కూతురికాపురాన్ని చూడాలని బయలుదేరిన కమలతల్లీ, భీమయ్య బాబాయీ సరిగ్గా ఇదే సమయానికి ఇంట్లో అడుగుపెట్టి ఈ భీకరదృశ్యాన్ని చూసి నిలువునా నీరయిపోయారు.

కాని, వంటింట్లో ఆకుపచ్చఫ్లాస్కు మాత్రం తనేమీ ఎరగనట్లు చూస్తూ నిలుచుంది. (అయిపోయింది) ★

# చిదంబర రహస్యం

(12-వ పేజీ తరువాయి)

బసవయ్యకు కోపం వచ్చింది. "మళ్లీ నన్ను పడగొట్టాలని చూస్తున్నారా? నక్కవేషాలు వెయ్యకయ్యా. నీ దొంగవేషాలన్నీ ఈ బసవడిదగ్గర కాదు. తర్వాత నువ్వే ఏడుస్తావ్." దానయ్య చెయ్యి పుచ్చుకొని "పద!" అని గర్జించాడు. గుమ్మం దాటుతూ "లుచ్చా గాడిద కొడుకు!" అని వినపడేలా తిట్టాడు.

వెంకయ్యవాళ్లని సాగనంపటానికి గేటుదాకా వెళ్లాడు.

ఇక అప్పికొండ మిగిలాడు. ఇందాకటి అప్పికొండకాడు. నిద్రమత్తుస్థానే తెలివి ప్రజ్వలిస్తోంది.

నిజంగానే దానయ్య అనుకుని ఉంటాడా?"

"ఏడిశాడు. నిన్నెంత అనుకున్నాడో వాణ్ణీ అంతే అనుకున్నాడు. కోటివిద్యలూ కూటికోసమేకదా. వెధవ. వాడిపని పడతానుండు. పోలీస్ సూపర్నెంటుకు ఉత్తరం వ్రాస్తానుండు. ఫలానా దానయ్య మా ఇంటికి దొంగతనానికొస్తే ఇన్ని నెంబరు కానిస్టేబుల్‌కి అప్పగించానని చెప్తా. ఈ వెధవ నేనలా చేస్తాననుకోడు. ఈఖైదీ నేం చేశాడో సూపర్నెంటుకు చెప్పకోలేక ఛస్తాడు. ఆ వెధవ జైలు కెళ్లాల్సిందే నా పేరేగాని చిదంబరం నీ పేరేగాని......"

"ఉష్" అన్నాడు అప్పికొండ. అంటూ యజమానిభుజంమీద చెయ్యివేసి "నిప్పుతో చెలగాటం కాదా?"

"అవును. అయితే? నా వేళ్లు కాపుగా కాలేవి?" చిదంబరం నవ్వి రహస్యంగా అన్నాడు. "ఆ చీకటికొట్లో పడి ఏడుస్తానన్నావ్! అప్పుడు నేనే ఒప్పుకొంటే ఈపాటికి ఏమయ్యేవాడివి? మళ్లీ ఇంకోసారి చెపుతా విను. నువ్వొక వస్తువును కనబడకుండా దాచాలంటే, అందరికీ కనబడేలా ఉంచడమే పద్ధతి." ★

(రాఫేల్ సెబాటిన్ కథకు అనుసరణ)

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నికాక్క, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఎ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"

పెరిడేపి-నెల్లూరు జిల్లా.